చిన్నకథ

గాలిమూట ★

శ్రీ

ఆర్. యం. చిదంబరం

ఓ కరకం వాతావరణంలో —ఒక రకం వ్యక్తుల మధ్య బతుకుతున్న వ్యక్తి పొత్తుగా మరొకవాతావరణంలోకి విసిరివేయబడినప్పుడు,ఆలోచనల నుడిగుండంలో చిక్కుకున్నప్పుడు ఎలాంటి చిత్రమైన అనుభూతులు కలుగుతాయో మరి. దాన్ని పరిశీలించి వర్ణించటం అంత సులభం కాదు —అందులో ఎండమావులు, త్రిశంకు నరకాలు, స్వర్గాలు, వగైరా కలలు వుంటాయి.

రవరోణ నిటారుగా నిలబడి గట్టిగా ఆ గాలిలో ఏదో తియ్యదనం వున్నట్టు శ్వాసపీల్చాడు. అతన్ని పాలెంపూడి స్టేషనులో దించివేసిన ప్యాసింజరు బండి నెమ్మదిగా వంకర తిరుగుతూ పాములా కదలిపోయింది.

గేటుదగ్గర నిలబడున్న ముసిలి స్టేషన్ మాస్టరు అతన్ని టిక్కట్టు అడక్కుండా పరధ్యానంగా చుట్టకాలుస్తూ ఎటో చూస్తున్నాడు. రవణ స్టేషన్ కటకటాలు దాటి బయటకు రాగానే ఇద్దరు ముగ్గురు కుర్రాళ్లు అతన్ని చుట్టు ముట్టారు.

'పాలెంపూడి పూళ్లోకి వెళ్లాలి' అన్నాడు 'స్టే' రాసుకున్న అకాశంవంక చూస్తూ.

'నా నెత్తి వెట్టండి బాబయా! తమరికి ఎంత తోస్తే అంత' అంటూ ఓ కుర్రాడు బలవంతంగా అతని చేతిలో వున్న సూట్‌కేస్,బెడ్డింగు లాక్కుని బయలుదేరాడు.

కొంతదూరం వరకూ దీనంగా వ్యాపించిన మట్టి రోడ్డు కృంగి, కృశించి పొలాల గట్లతో అంతమైంది. కీకారణ్యాలవటంమూలాన గట్లన్నీ శుభ్రంగా, బాడీ బురదా లేకుండా పడవటానికి కనుగుణంగా వున్నాయి.చల్లగాలి గిలిగింతలు పెట్టింది. దూరంగా ఓ కొంగ ఆవులించి, కన్నుగీటి, వింతగా నవ్వింది. ఎక్కడో పాము జర్రున పాకిన చప్పుడు—చట్టంలో పాలూ, పెరుగూ అమ్ముకోడానికి వెడుతున్న ఇద్దరు ముగ్గురు గొల్లలు అతనికేసి విచిత్రంగా చూశారు.కుర్రాడు ఏవో పదాలు పాడుతూ పాపకూగా ఆడుగులు వేస్తున్నాడు. రూపాయైనా దొరుకుతుందని వాడి అంచనా—

'అయితే బాబయా?...తమరు ఎవ రింటికి?'

'మాధవరావుగా రింటికి....ఏరా? నేను జ్ఞాపకం లేనట్రా?'

కుర్రాడు నిమిషంపాటు దీర్ఘంలోచేసలో ఒక్క ముసకవేసి, అయిదారుసార్లు అతన్ని పరీక్షించి 'ఆయన మేనల్లుడుగారు కదూ మీరు?...అబ్బ!...ఎంత మారిపోయినారు? అప్పుడీ మీసం లేదు. ఇంత ఎత్తు కూడా లేరు. అవునులెండి. మా అయ్య పెద్దూరేవాడు —మీ కిల్లిన వారంతా కిట్టి రూపులేకుండా యిద్దె పోతారట.'

ఇంతసేపూ నడుతూ మాట్లాడుతున్నవాడు హఠాత్తుగా ఆగిపోయి,

'ఇంతకీ బాబయా?...తమరు యిమాకంమీ దెళ్లారా? పడమీ దెళ్లారా?' అనడిగాడు.

రవణ సమాధానం చెప్పకుండా నవ్వి వూరుకున్నాడు.

కాలవ గట్టమ్మట నడచిపోతున్నారు. ఇంకా చాలాదూరం వుంది. విస్తుంకోచంగా సిగరెట్టు ముట్టించాడు. ఏదో రహస్యం చెవిలో వూదుతున్నట్టు పడవలు నిశ్శబ్దంగా పిటిలో కదలిపోతున్నాయి. తను తిరిగి రావాలనుకోలేదు. అమ్మ, నాన్న వెడపట్టి ఇక్కడకు గెంటారు.

మావయ్య ఇల్లు చేరుకునేసరికి నవ్వురున్న సూర్యుడి ముఖం కోపంతో కొద్దిగా జేవురించింది. అరుగుమీద కూర్చుని ఏదో పుస్తకం చదువుతున్న కాంతం కళ్లు పెద్దవిచేసి ఆశ్చర్యంగా చూసి వెంగన గెంతుతూ లోపలకు పరుగెత్తింది. అతని పాలెంపూడి విడిచినప్పుడు కాంతం ఎలా వుండేది? గుమ్మడికాయలా ముఖం, గొర్రె కోళల వెడ, మోకాలు కిందకు దిగిరిగిన పరికిణీ. ఎత్తుగా వున్న కొండలు ప్రతిధ్వనించేట్టు మాటకు మాట అందించేది. ఇప్పుడో! ఇంచు మించు అతని భుజాలదాకా ఎదిగింది. ప్రతి అణువులోంచి మోహనం తొంగిచూస్తూ ముసి ముసి నవ్వులు నవ్వుతూంది. ఆశ్చర్యం తన నూలుకాయాన్ని బయటకు జేరవేసింది.

'ఎంతకాలానికి వచ్చావురా? మంచిస్థితిలోకి రాగానే మనుష్యులు మారిపోతారు. నువ్వూ అంతేనేమో ననుకున్నాను' అంటూ పలకరించింది.

కాంతం తీసుకొచ్చిన నీళ్లతో కాళ్లు కడుక్కుని అరుగుమీద కొచ్చాడు.

'ఏం!...కాంతం? అలా చూస్తావెందుకూ? బ్లా కంటేనా?' అనడిగాడు.

'అబ్బే!...అందుక్కాదు. తమధ్య నేను నీ మాటలు తెగచూస్తున్నానులే. అందులో చాలమంది 'విలన్' లను చూశాను' అంటూ ఆగిపోయింది.

'అంటే నన్ను కూడా ఆ వర్గంలో చేర్చావన్నమాట పాపం! నన్ను చూసి జడుసుకునుంటావు కూడా. ఇదివరకు, ఇలాంటి వెర్రి వెర్రి వేషాలకు నీ మందు వేసేవాడినో తెలుసా?' అంటూ మొట్టికాయ మొట్టేటందుకు పిడికిలి బిగించాడు.

అత్తయ్య నవ్వుతూ 'పద లోపలికి. ఆయన పొరుగూ రెళ్లారు పాయంత్రంకాని రారు.'

స్నానంచేసి కాఫీ తాగాక అతను తీసుకువచ్చిన బహుమతులన్నీ బయటుకు తీశాడు. 'కీ' యివ్వగానే సంగీతం పలికే సిగరెట్ కేస్. స్విచ్చి వేయగానే తిరిగే బ్యాటరీ లైటు పంకా. వ్యూఫైండర్ అన్నీ ఇండోచైనావంచి అవురూపంగా తీసుకువచ్చాడు. కాంతం వింతగా అవుపిస్తూ చూస్తోంది చైనీస్ ఆర్ట్ సిల్కు చీరలు, ఒకటి కాంతానికి, మరొకటి అత్తయ్యకూ. అతని చేతకాల అడ్డంలో మరో ప్రతిబింబం కనిపించింది. కాంతమేమో ననుకున్నాడు. వెనక్కి తిరిగాడు...కాదు..... ఎవరు?....

అమ్మో!...నడ్డ!....కాదు...తన భ్రమ! పద్మాలుగు, పదహారేళ్లుంటాయి.

'ఏవండీ! అప్పుడే మర్చిపోయారా!.....నేను సరస్వతిని.' అంది అమ్మాయి నవ్వుతూ.

'పంపావు!...పద్మ చెల్లెలువా? ఎంతగా ఎదిగిపోయావు?'

ఇంతలో కాఫీ పట్టుకుని కాంతం వచ్చింది.

'కాంచెం పంచదార కావలిస్తే నవ్వాను' అంటూ సరస్వతి లోపలకు వెళ్లింది.

రవణ కాఫీ తాగుతూ సిగరెట్ కేస్ చేత పియానో సంగీతం పాడిస్తూ పద్మను గుగించి సరస్వతిని అడగటమా, మానటమా అని ఆలోచిస్తూ కూర్చున్నాడు. పాపీ, నేరుగా వెళ్లి పద్మను కలుసుకుంటే? అప్ప లామె యిక్కడుండో లేదో తెలియదు. అత్తవారి వూరేదో కూడా తెలియదు. ఆమెకు పెళ్లయిందని ఎందు కనుకోవాలి?....ఛ...ఇరవై యేళ్లు దాటాలు.ఇంకా ఒంటరిగా వుంటే సంఘం వూరుకుంటుందా?

'మీసాల బాబా!...ఏదో డొక్కుపెట్టి కొనుక్కొచ్చావని గొప్ప చూపించకు—ఏట్నోకే విసిరి వేయగలను' అంది కాంతం. రవణ ఆమెకేసి చూశాడు. వత్రిక చదువుతున్నట్టు నటిస్తూ, సగం మూతలు పడుతున్న కళ్లతో అతనికేసి చిలిపిగా చూస్తూ దొంగ నవ్వును అతికష్టంమీద పళ్లమధ్య బిగించింది.

'మిస్ కాంతల!...నీకు రెండో వార్షికోత్సవం కూడా వూర్తయింది. మిల్లీ ఇంటర్ సేషనల్ అఫేర్సులో జోక్యం కలగజేసుకున్నావంటే అణ్వస్త్ర ప్రయోగం తప్పదని చెప్ప డానికి సంకోచం అవసరమనే అనుకుంటాను.

కాంతం సౌందర్యం ఎప్పుడూ ఒకేలాగవుండేది కాదు. జీవితంలో ఎదగటం పూర్తయ్యాక ఓ నిర్ణీతమైన రూపం వస్తుంది. అది ముసిలిదవుతుందేమో కాని మారదు. కాంతం ఇంకా ఆ అవధికి చేరుకోలేదు. యౌవ్వన ప్రవేశం జరిగింది కాని ఇంకా ఇల్లు చక్కబెట్టుకుని స్థిరపడలేదు. పటపాలో యేడు వస్త్రాన్ని శరీరంలో అవయవాలన్నీ సరిగ్గా వ్యాకోచించక సత్యాగ్రహం చేస్తున్నట్టు కనిపించాయి. అమావాస్య చీకటిని రెండు పాయలుగా చీల్చి మెరికలు తిప్పినట్టు పొడుగాటి జడ—వివిధ కోణాల్లోంచి వివిధ వర్ణాలతో ఆమె సౌందర్యం దర్శన మిస్తోంది.

సరస్వతి వెళ్లిపోతుంటే అతను రెప్ప వాల్చకుండా చూశాడు.

'బావా!....నువ్వెప్పుడైనా నల్లద్దాల కళ్లజోడు పెట్టుకున్నావా?' అతనికి ప్రశ్న అంద కాలేదు.

'కొందరు అదెందుకు పెట్టుకుంటారో తెలుసా? తాము ఎవరికేసి చూస్తున్నదీ యితరులు గమనించకుండా వుండేటందుకు' అన్నా? కాంతం మాటల్లో హ్యూమరంటే ఆమెకు లేశమాత్రమే ధ్వనించింది. ఒకసారి తప్పిదం చేస్తే చాలు — తరువాత ఎలాంటి అపరాధమూ చేయకపోయినా అతన్నందరూ అనుమానిస్తారు.

రవణ మౌనంగా జోళ్లు తొడుక్కుని బయటకొచ్చాడు. పది నిమిషాల్లో అతను గదివుక్కున్న స్కూలు కాంపౌండులో అడుగు పెట్టాడు. కొందరు విద్యార్థులు వాలీబాల్ ఆడుతున్నారు. ఓ మూలగా కూర్చున్న రత్నం మేష్టారు అతన్ని గుర్తుపట్టి దగ్గరకు రమ్మని చెయ్యూపి పైకి చేశారు. రవణ వినయంగా నమస్కరించి ఆయన కెదురుగా కూర్చున్నాడు. పాలెంపూడిగురించి ఆయన లెక్కలు చెప్పేవాడు. ఆయన ఎక్కువగా చదువుకోలేదు కాని ఇంగ్లీషులో మంచి పాండిత్యం వుంది. ఏమాటకైనా తడుముకోకుండా అర్థం చెప్పగలరు. రవణంటే ఎందుకో ప్రత్యేకాభిమానం వుండేది. లెక్కల్లో ఎప్పుడూ అతనిదే ఫస్టు మార్కు. అతను హోంవర్కు చేయకపోయినా, క్లాసుకు ఆలస్యంగా వచ్చినా ఏమీ అనేవారుకారు.

'ఏమోయ్. కుశాసేగా వున్నావా?.....ఇన్నాళ్లెవరో తెలుసాండి మీకు? అయిదారేళ్ల కితం మన స్కూలు హెడ్మాష్టరుగా వుండేవారు పాపయ్యగారని, ఆయన అబ్బాయి. స్కూలు ఫైనల్సు పాసయ్యాడు. కలేజీలో చదివించమని అందరూ సలహా యిచ్చారు. పాపయ్యగారు కాలేజీ చదువు తాలూకు ఫీతాలు అనుభవించారు కనక అందుకు వప్పుకోక అతన్ని స్టెనోగ్రాఫీ నేర్పుకోమన్నారు. గవర్నమెంటు టేబ్లులో ప్యాసై సెక్రటేరియెట్‌లో చేరాడు. ఆ తరువాత మరికొన్ని టెస్టులు ప్యాసై ఇండో చైనా ఇండియన్ ఎంబసీలో చేరాడు. ఇంకా ఏమేమి అవుతాడో తెలియదు. కుర్రాడు మంచి ఘటికుడు' అంటూ పక్కనున్న మరొకరితో చెప్పుకుపోయారు. తరవాత పది నిమిషాలు ఇండో—చైనాలో వున్న ప్రజల ఆచార వ్యవహారాలమీద చర్చలో దొర్లిపోయాయి. ఏదో పనివుందని ఆ రెండో వ్యక్తి వెళ్లిపోయాడు.

'రవణా!...పద్మ చదివేసుకుందన్న సంగతి తెలుసా నీకు?' అనడిగారు చెప్పుదిగా. ఆయన ముఖంలో పిశాచాలు నృత్యం చేశాయి.

రవణకు ఎవరో తన నెత్తిమీద బండరాయి విసరినట్టయింది. లక్ష త్రాచుపాములు బుసలు కొడుతూ ఒక్కసారిగా కాట్లు వేస్తున్న అనుభూతి. చీకటి పోగులు వాడలు కురిసి అతన్ని ముంచి వేశాయి. ఏదో నిధి దొరుకుతుందని తవ్వితే చివరకు కండచీమ కుట్టింది.

'అంతేకాదు!...ఓనాడు అర్ధరాత్రి మెడకు వురివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అప్పట్నుంచీ మనను ముక్కలైందనుక్. ఏదో యిలా బతుకుతున్నాను. నాకు జీవించటం యిష్టం లేకపోయినా ఇతరులకోసం బతకాలిగా.'

రత్నం మేష్టారు ఇంకేవో మాట్లాడలేక పోయారు. కంఠంలో ఏదో బరువుగా అడ్డుపడింది. కళ్లు నీటితో నిండిపోయాయి. తన వంచుకుని నడిచిపోయారు. ఆదాయన ప్రకృతికి విరుద్ధం. మాట్లాడటం మొదలుపెడితే జడివానలా—జలపాతంలా—ధోరణి సాగిపోతుంది.

రవణ నెమ్మదిగా నడుస్తూ చెరువుగట్టుమీదికి చేరుకున్నాడు. నీటిలో తమలో బక్కంకమ్మని అవ్వానిస్తోంది. దూరంగా గొడ్లకాపరుల పాటలు ముక్కు ముక్కలుగా గాలిలో తేలిపోతూ వచ్చింది. పద్మ!...గంభీరమైన నరూపం!గుండ్రటిముఖంలో ఎక్కడో ఆకాశంలో అందకుండా వున్న చంద మామలో వున్న రహస్యాలన్నీ దాగివున్నాయి. నర్వానుభూతుల ప్రతిబింబాలు ఆ కళ్లల్లో కనిపిస్తాయి. పద్మ!నాట్యం చేస్తుంటే గజ్జెలు ఘల్లు ఘల్లుమనిపిస్తే ప్రపంచమంతా ఆమెకు దాసోహమంటుంది. అలాంటి పద్మకూడా తనకూ వున్న అనుబంధాన్ని ఏ విధంగా పరిశీలించాలో అతనికి తెలియదు.

పద్మకున్న ఆస్తి ఎండిపోని నదీజలంలా ప్రవహించే సౌందర్యం. అయితే ఏటవే తల్లిని పోగొట్టుకుంది. నవిత్తల్లి చేతిలో నానా బాధలూ అనుభవించింది. రత్నం మేష్టారు కిక్కురుమనే వారుకారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పద్మ పిఫ్త్ ఫారందాకా చదివింది. రవణ మెట్రిక్ పూర్తయ్యాక షార్ట్‌హాండ్ కోర్సు పూర్తిచేశాడు. ఆ వూళ్లో ఇన్‌స్టిట్యూట్ లేకపోవటంవలన నాలుగు మైళ్ల దూరంలో వున్న కాకినాడకు వెళ్లి వస్తూండేవాడు. రత్నం మేష్టారు ఓనాడు సాయంత్రం అతన్ని పిలిచి కోర్సు ఎలాగూ పూర్తయింది కనక సాయంత్రం వస్తే 'డిక్టేటు' చేస్తానన్నారు. రవణ సాయంత్రం అరుగంటల కల్లా పొందూ పేపరుతో హాజరయ్యేవాడు.

అంతవరకూ అతను పద్మను దూరంగా వున్నప్పుడు చూడటం, పలకరించటం జరిగింది. క్రమంగా వద్దే పేపరులో వ్యాసాలు చదివేది. పద్మ తెలివైంది. కొన్ని కొన్ని మాటలకు అర్థం తెలియకపోయినా వున్నారణ మాత్రం ఖచ్చితంగా వుండేది. ఒక్కనాడు రత్నం మేష్టారు తన బాధ్యతనంతా ఆమెకు వప్పజెప్పారు. దాంతో ఇద్దరికీ మధ్య ఓ విధమైన అనురాగం ఏర్పడింది.

అదో జబ్బులాంటిది. అందులో వున్న తియ్యదనం అనుభవించేవారికి తప్పించి మిగిలినవారికి అర్థమవుతుంది.ఏ వస్తువైనా వేలికందకుండా వున్నంతవరకే తన ప్రత్యేకత నిలుపుకోగలదు. రవణ తన్ను తాను చాలాసార్లు పరీక్షించి చూసుకున్నాడు. పద్మను తను ప్రేమిస్తున్నాడా?.... పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాడా? ఆమెకూ, తనకూ మధ్యవున్న అనుబంధం ఎలాంటిది?... దేనికీ సరైన సమాధానం రాలేదు. కాని ఆమెను చూడకపోతేమాత్రం మండు టెండలో ఎడారిలో నడుస్తున్నట్టుండేది. ఆమె తన్ను గురించి ఏమనుకుంటున్నది. తెలియదు. మాటల్నిబట్టి మనిషి హృదయాన్ని నిర్ణయించలేం. అయితే మనసు అరగణం దూరంలో వుంటుంది. కాని అందుకోటానికి వెళ్లేసరికి ఇంకా దూరంగా వెళ్లిపోతుంది. కాని అప్పుడైనా దూరం అరగణం మాత్రమే!

అనురాగం — వాంఛ — అందని అశలు — అనుమానాలు లేని స్వచ్ఛమైన చందమామ. వీటితో సరితూగగల భావంలో యురుక్కుని భావాన్ని మరచిన వ్యక్తులు ఏనాడూ జీవితంలో తృప్తిని పొందరు.

సెన్సస్ అధికారి నడిగితే ఏం చెబుతాడు?

'పద్మ ఓ బీద వుపాధ్యాయుని పిల్ల. వయస్సు పదహారు సంవత్సరాలు. చదువు పిఫ్త్ ఫారం వరకూ.

రవణ వయస్సు ఇరవై సంవత్సరాలు. నిరుద్యోగి — స్కూలుఫైనల్ ప్యాసయ్యాడు.

అంతవరకే — హృదయాలు విప్పి లోపల ఏముందో చూసే అధికారం కాని, శక్తికాని ఎవరికీ లేదు.

ఎక్కడో మంచుకొండమీద బయలుదేరిన నదీజలం వరళ రేఖా మార్గంలో సురక్షితంగా ఏన్నడూ గమ్యస్థానం చేరుకోదు. మధ్య ఎన్నో అడ్డంకుల్ని ఎదుర్కొని, వాటి కనుగుణంగా తన ప్రవాహాన్ని వంకరలు తిప్పి పరుగెడుతుంది. మధ్యలో ఎండిపోయి చివరి శ్వాసం వదలకుండా వుండాలి. పద్మను, హిందీ మేష్టారు తుకిచ్చి పెళ్లి చేయ్యాలన్న అభిప్రాయం ఎవరికక్కలిగింది? ఎలా స్ఫురించింది? ఇదికావు ప్రశ్నలు — రత్నం మేష్టారు అందుకు వప్పుకోవటమే ముఖ్యమైనది.

ఆయన దగ్గర చదువుకుంటున్న విద్యార్థిని పిలిచి 'హిందీ మేష్టార్ని గురించి నీకు తెలిసినదంతా చెప్పు' అంటే యిలా వర్ణిస్తాడు.

'పెళ్లి చేసుకున్నాక, పెళ్లాన్ని చావనివ్వక, బతకనివ్వక సంసారం చేశాడు. పాదాక్షం పీపురు పుల్లలో నాలుగోవంతున్నా, తుపాను గాలులకైనా చలించని ఘటికుడు. ముక్కు రంధ్రాల దగ్గర ఎప్పుడూ నల్లగా వుంటుందేమని కొందరు అనుమానపడవచ్చు. అది పుట్టు మచ్చలని కొందరు అభిప్రాయపడినా తప్పులేదు.....కాని నిరంతరం వుపయోగించే నళ్యం తాలూకు బావ్యా చిహ్నాలు. ఖద్దరు చొక్కా మరో రాతియుగం వరకూ వుంటుంది. మూడంగుళాల మేరవరకూ వ్యాపించిన మీసాలు ఎదగనూ ఎదగవు, ఖర్మంకొద్దీ తరగనూ తరగవు. ఆయనకు రెండో పెళ్లి ఎందు కవసరమైందీ ఎవరూ చెప్పలేరు.

రత్నం మేష్టారు ఈ పెళ్లికి వప్పుకోటానికి చాలా కారణాలు కనిపించాయి. మొదటిది: ఆయనకు భార్యంటే సింహ స్వప్నం. నిప్పుకూ, పుల్లకూ చెలిమి చేయటానికి ప్రయత్నించినట్టుంది ఆ సంసారం. రెండోది: ఆయన ఆస్తి పరుడుకాడు. మూడోది: పద్మను గురించి విన ప్రచారం జరుగుతూంది. అందుచేత ఆమెకు పెళ్లి కాదేమోనన్న భయం కలిగింది. రవణకు అడిగే హక్కులేదు. సంఘం నిర్ణయాల్ని, సూత్రాల్ని చెరిపివేసి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రకటించిన వ్యక్తులు ఖంతిలో తన్నివేయబడతారు.

కొన్ని వందల ఘనపు టంగుళాల పీడన శక్తి వున్న గాలిని చిన్న స్థలంలో బంధించటం సాధ్యం కాదు. ఓనాడు రవణ మేష్టారింటికి వెళ్లేసరికి తలుపులు దగ్గరగా వేసివున్నాయి. నెమ్మదిగా లోపల కెళ్లాడు. వీరూ లేరు. అతని కాళ్లార్పకుండా వున్నాయి. ఏవేవో ఆలోచనలు. ఏదో తెలియని ఆవేదన. ఆ తరువాత తేరుకుని చూశాడు. లోపల నో గది తలుపులు మాత్రం వేసివున్నాయి. తలుపుకున్న చిన్న కన్నం లోంచి లోపల ఎవరో నావున్నారేమోనని చూశాడు.

అక్కడ పద్మా?...అతని కంటిక్కనవడిన దృశ్యం!...అమ్మో! తబ్బుకుంటేనే గుండె ఆగిపోతున్నట్టయింది! అనుకోకుండా ఎదుర్కొనే సమస్యలు మనిషిలో యింగిత జ్ఞానాన్ని నశింప జేస్తాయి. అతనికేం చేయాలో తెలియలేదు. తలుపు దబదబ బాదాడు. ఏవో వెర్రి కేకలు పెట్టాడు. అనంత శక్తి తనలో యిమిడి వున్నట్టు తలుపు రెక్కల్ని పీల్చివేయటానికి ప్రయత్నించాడు.

పద్మ భుజాలపడి నెమ్మదిగా తలుపు తీసింది. రవణ విస్మితనవాలా లోపలకు పరుగెత్తాడు. ముహూర్తంతో చెమటతో తడిసివుంది. సిగ్గు తోనో, భయంతోనో తెలియదు, తలవంచుకుంది.

'పద్మా!... నీవిటిదంతా?' అనరిచాడు. నానంనుండి తాడు వేలాడుతూంది. మరో పది నిమిషాలు ఏమీ జరక్కుండా, అక్కడికెవరూ రాకుండా వుంటే మాడిపోయిన విద్యుద్దీపంలా ఆమె భౌతిక దేహం మాత్రమే మిగలేది.

పద్మ సమాధానం చెప్పక చేతుల్లో మొహం కప్పేసుకుని వెక్కి వెక్కి ఏడవటం మొదలు పెట్టింది.

'పద్మా!...అంతా నాకు తెలుసు. ఈ ప్రయత్నం నువ్వెందుకు చేశావు? నువ్వు అమాయకురాలివి. ధైర్యంలేదు. నే వుండగా నీకెలాటి అన్యాయమూ జరగదు. నేను నిన్ను పెళ్లి చేసుకుంటాను. ఎవరడ్డొస్తారో చూస్తాను. అందర్నీ ఏకంగా అరేబియా సముద్రంలో—కాదు — దగ్గర్లో వున్న బంగాళాఖాతంలో వురికి అట్టడుగున వున్న ముత్యాలు ఏరుకోమను' అంటూ ఆమెను వెర్రిగా కౌగలించుకున్నాడు. అందులో కామాతురత ఎంతమాత్రంలేదు. అతని మాటల్నీ శూన్యంలోంచి బయలుదేరిన అదృశ్య వ్యక్తుల వాదం లాంటిది....అంతే.... అదంతా కేవలం వుద్రేకం.

ఉద్రేకంలో వున్న మనుష్యులు తార్కికంగా మాట్లాడలేరు. ప్రపంచం అతని చేతిలో యిమిడి వుందనుకున్నాడు. ప్రపంచాన్నంతా ముంచి వేయటానికన్నట్టు రక్తం పొంగి నస్తున్నప్పుడు ఎర్రకణాలు పలికే పరభాష!

అమ్మ, నాన్న ఇంట్లోలేరు. ఇదే సరైన సమయమని పద్మ అనుకుందట!

ఇంటికి తిరిగొచ్చాక రవణకు దిగులు పట్టుకుంది. ఎలా? ఈ ప్రశ్నను తల్లి దండ్రుల ముందు ఎలా తీసుకురావటం? సిగ్గుచేటు కదూ? ఆలోచించి, ఆలోచించి ఏ నాడ్డుకూ చేరుకోలేకపోయాడు. నాలుగు రోజులు గడిచాక రత్నం మేష్టారు అతన్ని రమ్మని కబురంపించారు. స్కూలుకు వెళ్లగానే ఖాళీగా వున్న ఓ క్లాసు గదిలోకి తీసుకుపోయారు.

'రవణా!...నేనంటే నీకు గౌరవాభిమానాలు, ప్రేమ వున్నాయని అనుకోటంలో ఏమైనా పొరపాటు వుందా?'

రవణ కనురెప్పల మీద ఆశ్చర్యం బరువుగా వాలింది.

'అందులో ఎంతమాత్రం సందేహం లేదు. మీరాప్రశ్న ఎందుకు వేస్తున్నారో నా కర్థం కావటం లేదు' అన్నాడు.

'అయితే ఓ మాట వింటావా?'

రవణ ఏమీ సమాధానం చెప్పక ఆయనకేసి చూశాడు. రత్నంమేష్టారు తలవంచుకుని చెప్పుకుపోయారు.

'పద్మను నువ్వు పెళ్లి చేసుకుంటానన్నావుట కదూ? వద్దు. నేను నీకు చేసిన వుపకారాల కిది ప్రత్యుపకారం కానేరదు. నీ జీవితం పాడు చేశానన్న నింద — అపఖ్యాతి నా కక్కర్లేదు. మీ కుటుంబ గౌరవం, తాహతు గమనించుకుంటే నువ్విలా ప్రవర్తించటం తెలివి తక్కువ. ఈ వివాహం ఎన్నడూ జరిగేది కాదు—జరగదు.'

చేతిలో నిప్పుముద్ద వుంచి మింగమన్నట్టుంది.

రవణ ఏమీ సమాధానం చెప్పకుండా తల వంచుకుని వచ్చేశాడు. మేష్టారు అతన్ని రెండు మూడుసార్లు పిలవటం అతనికి వినిపించకపోలేదు.

ఆ తరువాత నాలుగు రోజులకు అతనికి సెంట్రల్ గవర్నమెంటులో వుద్యోగం దొరికింది. ఈ స్వల్పకాలంలో అతను పొందిన ఆత్మ మథనం అనంతం — కాని పద్మను కలుసుకోటానికి ఎలాంటి ప్రయత్నమూ చెయ్యలేదు. వుదయం నాలుగ్గంటల బండికి వెళ్లిపోయాడు. ఆ చలిలో ఒక్కడూ నడచి వెడుతూంటే జీవితంలో నెయ్యీయవంతు అర్థమైనట్టనిపించింది. ఆ తరువాత నెల రోజులకు పాపయ్యగారు విజయనగరం వెళ్లిపోయారు. ఆ నాటికీ, ఈనాటికీ మధ్య దూరం 'ఆరు సంవత్సరాలు.'

* * * *

ఇండో—చైనాలో అతని జీవితం ఎలా గడచిందో అతనికే తెలియదు. ఎంబసీలో అందమైన అమ్మాయిలున్నారు. అందచందాలు — చురుకుదనం — నాగరికత — ప్రేమ — ఆకర్షణలు —అన్నీవున్నాయి.

నెల రోజుల సెలవులో తిరిగి వచ్చాడు. అయిదారు రోజులు విజయనగరంలో వున్నాక మావయ్యింటికి వచ్చాడు. మావయ్య మంచి స్థితిమంతుడు. బోలెడు పొలం — రాజభవనం లాంటి ఇల్లు. కాంతం ఒక్కతే సంతానం. అందుకే రవణకూ, కాంతానికీ పెళ్లి జరిపించాలని నిశ్చయించుకున్న పెద్దలు అనుకూల వాతావరణం సృష్టించేందుకు అతన్ని ముందుగా నెమ్మదిగా నడుస్తూ ఇల్లు చేరుకునేసరికి ఏడు గంటల్లైంది. అప్పటికే మావయ్య వచ్చేశాడు. భోజనాలయ్యాక ఇద్దరూ అరుగుమీద కూర్చునినంశాలతో పడ్డారు.అరేళ్ల క్రితమైతే రత్నంమేష్టారు కూడా ఆ చర్చల్లో పాల్గొనేవారు.

'అయితే రవణా! మీ రత్నం మేష్టార్ని కలుసుకున్నావా?'

'ఆ...సాయంత్రం' అన్నాడు మౌనాన్ని వదల్లేక.

'మాదు నాయనా!... ఆయనిప్పుడు పూర్తిగా మారిపోయాడు. మాకేసి కన్నెత్తయినా చూడటం లేదు. ఇదివరకు ఆయనకసేసోసాయంచేయటానికి వెడితే మొహమాటమైనా లేకుండా వద్దన్నాడు. అంచేత, నువ్వు ఆయనగారింటికి వెళ్లకు' అని సలహా యిచ్చింది అత్తయ్య.

కాంతం చక్కగా సింగారించుకుని, తట్టెడు మల్లెపూలు తల్లో తురుముకుని ఆవులిస్తున్న సౌందర్యంలా అతని కెదురుగా నిలబడి సంభాషణ నింటున్నట్టు నటించింది.

మేష్టారు ప్రపంచానికి దూరంగా వుండటానికి కారణం ఆయనలో నిబ్బంబించిన గర్వం కాదని, ఇతర కారణాలున్నాయని రవణ వాదిద్దామనుకున్నాడు. చెప్పంత కూతురు నిలువునా ప్రాణాలు తీసుకుంది. ఎందుకో, ఏవిటో, ఎవరూ చెప్పరు. ఎవర్నీ అడగ బుద్ధి వేయటం లేదు కూడా. అవసాదు వుండనే వుంది. ఆర్థికంగా స్థిరమైన జీవితం కాదు. రేపో మాపో రిటైరవుతే నెత్తిన బెంగేసుకుని అద్దె కూడా యిచ్చుకోలేని కొంపలోనికి రావాలి. ఆదరించేందుకు కొడుకు లేడు. గయ్యాళి పెళ్లాం. ఇలాముళ్ల మధ్యవున్న ముసిలాయన ఎవర్తో ఏమని మాట్లాడుతాడు? ఇదంతా అర్థంచేసుకుని సానుభూతి చూపే దెవరు?

ఆ మర్నాడుదయం అతన్ని పెంటనే రమ్మని మేష్టారు కబురంపించారు. ఆ విషయం ఎవరికీ తెలియదు. కంగారుగా బయలుదేరేసరికి కాంతం ఎదురుపడింది.

'ఎక్కడికి?' అనడిగింది వయ్యారంగా మూస్తూ.

నిజం చెబుదామనుకున్నాడు. కాని దానివలన లాభంకంటే నష్టమే ఎక్కువ.

'కొంచెం పనివుంది' ఆమెను తప్పించుకుని వెళ్లట మెలాగో అతనికి తెలియలేదు.

'ఈ కాఫీ తాగి మరీ వెళ్లు. నువ్వేమాటు తాగావని నాకు తెలుసు. ప్రతిరోజూ నేనే తీసుకొచ్చేదాన్ని. ఇవేళ నేను లేచేసరికి అలస్యంకావటం మూలాన కార్యక్రమంలో కొద్దిగా మార్పులు వచ్చాయి. నేనే యివ్వకపోతే ఎలాగో వుంటుంది నాకు.'

ఎందుకో ఆమె కళ్లల్లోకిచూడలేకపోయాడు. అందులో దాటలేని అడవులు, ఎడారులు,లోయలు వున్నాయి. ఒక్క గుక్కలో తాగేసి బయట పడ్డాడు.

అతను వెళ్లేసరికి మేష్టారు దిగులుగా అరుగు మీద కనిపించారు.

'చూడు రవణా!...నేను అన్ని విధాల చితికిపోయాను. నాకు సాయంచేసే వారెవరూ లేరు. దైవాన్ని ఎంత గట్టిగా నమ్మానో, అంత గట్టిగా ప్రతిఫలం పొందుతున్నాను. దాని పరిస్థితి ప్రమాదంగా వుంది. ఏంరోగమో అర్థంకాదు. వున్నట్టుండి కళ్లు పైకి తేలేస్తుంది. కాళ్లూ చేతులూ కొట్టుకుంటాయి. ఏంచేయను? అందరూ కాకినాడ జనరల్ ఆస్పత్రిలో చేర్చమంటున్నారు' అంటూ లోపలకు నడిచారు.

మేష్టార్ భార్య స్మృతి లేకుండా పడివుంది. సరస్వతి గోడవారగా నిలబడుంది. రవణ ఆమెకేసి చూడలేకపోయాడు. నూటికి నూరుపాళ్లు నెత్తిన నేనే అనే వాడుకు ఇది ప్రత్యక్ష నిదర్శన మన్నారు. ఏ కారణమూ లేకుండా ముసిలాడికిచ్చి ఎందుకు పెళ్లి చేశారని రుజువు చూపించారు.'

సరస్వతి కొంచెంసేపు మౌనంగా వుంది.

'నీవరకు హిందీ మేష్టార్ కూడా పెళ్లిళ్లు చేసుకున్నారు. కాస్త తేడా తప్ప ఇదే పరిస్థితి. ఇందులో తప్పు ఎవరిదని నిర్ణయించం?'

రవణ మనసు ఎగ్గారుంగుంగా పరుగెత్తితే కాలం—సమయం—జీవితం అన్నీ ఆగిపోయినట్టనిపించాయి. బురదలో రత్నం వుందని దిగితే అది దొరకేదాకా ప్రయత్నించాలి. అంతే కాని 'అయ్యో! బట్టలు పాడవుతాయి. ఎలా?' అంటూ కొంచెం దిగి బయటకు వస్తే సంఘం హర్షించదు. నిజానికి విషాదంలో అతని బాధ్యత యింతవరకూ వుందన్న సంగతి అతనికి తెలియదు. అప్పుడంటే తను గాలిమీద నిలబడున్నాడనుకోవచ్చు. ఇప్పు డతను పించేసిన ప్రశ్నలే

(మిగతా 8 వ పేజీలో)

శ్రీరామ్ తాండ్ర తీసిన

కుర్రాడు కన్ను మూయగానే పద్మ కూడా ఓనాడు జీవితంలో వురికి ప్రాణాలు తీసుకుంది ఇందులో తప్పు ఎవరిదని నిర్ణయించం?'

రవణ మనసు ఎగ్గారుంగుంగా పరుగెత్తితే కాలం—సమయం—జీవితం అన్నీ ఆగిపోయినట్టనిపించాయ

చెవిటివారికి శుభవార్త

కూ శ్రవణ సాధన నిపుణులు శ్రీ కే. ఆర్. రాజగోపాలన్ దగ్గర పట్టణములకు వాటి ఎదుట తెల్పిన తేదీలలో వచ్చేసెదరు. వారిని కలుసుకోనండి. ఆధునిక పరీక్ష చేయుటకు ఆడియోమీటరును, మైక్రో మరియు కాక్ ట్రాన్స్ శ్రవణ సాధనములతో సహా పూర్తి సాధన సంపత్తిని కలిగి మీకు సరిపోవు సాధనమును అమర్చగలరు.

ఏలూరు - వసంత మహల్, 8, 9-7-58

రాజమండ్రి - శాంతి నివాస్, 10, 11-7-58

కాకినాడ - రాప్సు ఎం. ఎల్. హోం, 12, 13-7-58

మోడరన్ రేడియో కంపెనీ

మద్రాసు-10.

TAILORING CUTTING

సచిత్రమైన డైందు పుస్తకము. రు 4/— ఫ్యాషన్ పుస్తకం, అర్ధ చేరు. రు. 2/8 పోస్టేజి రు. 0—14—0. ఆర్డర్లు ఇంగ్లీషులో వ్రాయవలెను.

KUMAR-BROS., ALIGARH-1

ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్

వెంకటరాయపురం, తణుకు.

నోటీసు

ఇందుమూలమున తెలియపరచునది దేనునగా దిగువ తీర్మానములు పరిశీలించుటకు ఉపకరుని తోడుచో సవరణలతోగాని సవరణలు లేకుండాగాని ప్లాను చేయుటకు, ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్ అసాధారణ సర్వసభ్య సమావేశము 1—8—58 తేది శుక్రవారము సా. 4 గం.కు తణుకు, మండపాక లిమిట్స్, వెంకటరాయపురం వద్ద కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో జరుగును.

1. (సాధారణ తీర్మానము) కొత్త పరం రంగారావు అండ్ కంపెనీవారు కంపెనీ మేనేజింగ్ ఏజెంట్లుగా 10 సంవత్సరములవరకు నియమింపబడవలెను.

2. ((ప్రత్యేక తీర్మానం) డైరెక్టరు, చేర్మన్ అయిన శ్రీ ఎం. తిమ్మరాజుగారి బంధువు డైనప్పటికీ శ్రీ సి.హెచ్. సూర్యనారాయణ, బి.ఎస్.సి. (Ag) అగ్రికల్చరల్ ఆఫీసరుగా నియమింపబడినందుకు బంధుత్వమూలముగా ఆమోదం అవ్వబడినది.

3. (ప్రత్యేక తీర్మానం) ఒక్కొక్కటి రు. 100/— ల వంతున 7% క్యుములేటివ్ డిబెంచర్లు (ప్రిఫరెన్సు షేర్లు) 10,000 నూ. ఒక్కొక్కటి రు. 10/— ల వంతున తక్కిటి షేర్లు 2,00,000 లున్నవి. రిజిస్ట్రీ ఆఫ్ అసోసియేషన్‌లోని 3 అండ్ 101 క్లాజ్‌లు, మెమోరాండం క్లాజ్ V సవరించడం మొదలగు, జారీచేసి అధికారం పొందిన కంపెనీ మూల ధనం రు. 1,00,00,000/— లకు పెంచబడవలెను.

నోట: 1. సమావేశమునకు హాజరై వోటు చేయుటకు వాక్కుగల సభ్యులైనను, మంత్రప్రతినిధిని తనకు బదులు సమావేశమునకు హాజరై వోటు చేయుటానికి తన ప్రాక్సీగా నియమించవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడుగా అయివుండ నక్కర లేదు.

2. పరిశీలించవలసిన తీర్మానములతో సమీటింగ్ నోటీసు, వివరముల నోట్సు, ఆకు ప్రకారం, సమీటింగ్ సమావేశపు నోటీసులో కలిపి, మెంబర్లకు పంపడమైనది.

(బోర్డువారి ఆజ్ఞమేరకు)

సర్ ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్,

(సం) ఎం. హరిశ్చంద్రప్రసాద్,

డైరెక్టర్—ఇన్—చార్జి.

వెంకటరాయపురం, తణుకు. 17—6—58

నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

(1) ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జునసాగర్ సూపరింటెండింగు ఇంజనీరుగారికి 22—7—58 తేది సా. 4 గం. ల వరకు విజయవుర్ నార్త్‌హిల్ కాలనీలో (నల్గొండ జిల్లా) వారి ఆఫీసునందు తీసుకోనబడును.

(2) టెండరు షెడ్యూల్సు ఖరీదు సేల్సు టాక్సుతో సహా రు. 8.16 (ఎనిమిది రూపాయల పదునారు నయాపైసలు.)

(3) టెండరు ఫారములకుగాను దరఖాస్తు 8—7—58 వ తేది లోపుగా పంపవలయును.

(4) టెండరు ఫారములు 10—7—58 వ తేది తరువాత అమ్మబడును.

(5) కంట్రాక్టు ఫారము ఎల్. ఎస్.

(6) టెండరు ఫారముల ఖరీదు (శ్రీ సి అండ్ అకౌంట్సు ఆఫీసరు నెం. 3 విజయవుర్ వారు వారి పేర చెల్లించి ఆ డ్రాఫు టెండరు ఫారముల అప్లికేషన్‌లో కూడా పంపవలయును.

1. నాగార్జునసాగర్ కుడికాలువ 9/0 నుంచి 10/0 రివిలో 9/7 నుంచి 9/7+330 వరకు (తవ్వుట.

ఎర్నెస్టు మని డిపాజిటు: రు. 3,600.

సెక్యూరిటీ డిపాజిటు: రు. 3,600.

కాలపరిమితి: 4 మాసములు.

(సం) ఎం. వి. రామారావు

సూపరింటెండింగ్ ఇంజనీరు.

గాలిమూట ★

(5 వ పేజీ తరువాయి)

వారెవరూ కారు. తన పాపానికి పరిహారంగా సరస్వతిని చేసుకుంటే?....అవును. ఈసారి తన లక్ష్యం కొనసాగాలి. పలుగురూ నాలుగు రకాల వేదాంతాలు, తార్కిక సిద్ధాంతాలు స్పృశించి నిజాన్ని కప్పి వేస్తారు. దాన్ని కనుక్కోవాలంటే 'ఎక్స్‌రే' కళ్లు వుండాలి. 'ఆలా మా మాట విడుకుండా దారితప్పి నడిచాడా మరి—అనుభవిస్తాడు—చూస్తుండు. ఉప్పుతింటే నీళ్లు తాగకుండా వుండగలడూ?' అంటుంది సంఘం. రాత్రి వచ్చాడు గంటలు.

మరక్షణమైన మార్గాన్ని మధ్య మధ్య దొంగలు అడ్డగించినట్టు, ఆతని నిద్రను పాడు కలలు ఖెదరుకొట్టాయి. కిటికీలోంచి ఖయంటుకు చూశాడు. చీకటివాడ్డు తెలియని సముద్రంలా వ్యాపించివుంది. రవణ ఎందుకో పిచ్చిగా నవ్వుకున్నాడు. ఎక్కడో దూరంగా అందకుండా వున్న వేదాంతం, జీవితపు రహస్యాలు ఏకాంతంగా వున్నప్పుడు మనిషిని కోరివచ్చి కౌగిలించుకుంటాయి. రవణ విషయం కూడా అంతే!

ఎవరో తలుపు తీసిన చప్పుడు.

మొదట్లో తను భ్రమనుకున్నాడు. కాని నిజం—గబగబ వంటింట్లోకి పరుగెత్తాడు. తలుపు తీసివుంది. ఆ చీకట్లో ఓ రూపం నూతి వైపుగా గబగబా నడుస్తోంది. రవణ కంగారుగా టార్చి వేశాడు. మరుక్షణం గట్టిగా కేకలేస్తూ నూతికి అరగజం దూరంలో సరస్వతిని ఆపివేశాడు.

'ఏవి టిదంతా?' అ నడిగాడు.

సరస్వతి సమాధానం చెప్పకుండా వెక్కి వెక్కి ఏడ్చింది. కొన్ని గంటలక్రితం నవ్వుతూ మాట్లాడిన సరస్వతి యీమేనా అనిపించింది. ఆమెను లోపలకు తీసుకొచ్చి సముదాయించాడు. తరువాత సరస్వతి చెప్పిన కథ ఆతనికి ఆశ్చర్యాన్ని కలిగించింది. పద్మకు మళ్లీ ఆమెను కూడా పీముసిలాడి మెడకు కట్టడానికి ప్రయత్నాలు పూర్తి కావస్తున్నాయట. రత్నం మేష్టారు ఆతన్తో యీ విషయం ఎన్నడూ ప్రస్తావించలేదు. ఒకరు చెప్పగా ఆతను వినలేదు కూడా. ఒకసారి పాముకాటు తిన్న మనిషి రెండోసారి దాన్ని ఎలా ముద్దు పెట్టుకుంటాడో ఆతనికి తెలియలేదు.

'సరస్వతి! నీ అక్కయ్యకు మళ్లీ తెలివి తక్కువ పనులు చెయ్యకు. అలాంటి పరిస్థితి నీకెన్నడూ రాదు. నీకే అన్యాయం జరక్కుండా చూసుకునే బాధ్యత నాది. పద్మను రక్షిస్తానని వాగ్దానం చేసి నిలుపుకోలేకపోయాను. ఇప్పుడైనా నిలుపుకుంటాను.'

మళ్లీ అపుకోలేని వుద్రేకం కొన్ని భయంకర శక్తులు చుట్టూ చేరి ఆతన్ని కబళించి వేయటానికి సిద్ధపడినా ఆతనికి తెలియదు. సరస్వతి వీడుపు దిగబుంగటానికి ప్రయత్నిస్తూ ఆతని మీద వాలిపోయింది. ఈ సంఘటనలో నిజం ఎంతవరకూ దాగివుందన్న సంగతి మాత్రం ఆతను ఆలోచించలేదు.

ఆ మర్నాడుదయం అందరూ తిరిగివచ్చారు. మధ్యాహ్నం పాపయ్యగారు రావటం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆయన వస్తున్నట్టు వుత్తరం రాయలేదు. కాని ఆ రాత్రే మాటలు ప్రారంభమయ్యాయి. అంతా సుముఖంగానే నడబింది. రవణ అభిప్రాయం గురించి ఎవరూ అడగలేదు. కాంతం మాత్రం తలనిండా తన్నిడుడు పూలు తురుముకుని కాటుక కళ్లతో మన్మథ బాణాలు విసురుతూ అటూ ఇటూ తిరుగుతోంది. మరో ఏడాదిలో ఆతను ఇండో—చైనా నుండి తిరిగి రాగానే ఆతనికీ, కాంతానికీ పెళ్లి జరిపించాలని నిశ్చయం జరిగింది.

ఆ రాత్రంతా రవణ అశాంతితో బాధపడ్డాడు. అంతులేకుండా అల్లుకుంటున్న చీకటి వలల్ని చీల్చుకుని బయటపడటానికి వృథా ప్రయత్నాలు చేస్తున్నాడు. మనిషికి ఆలోచనన్నది మొదటి శత్రువు. సాధించలేని సమస్యల్ని సృష్టిస్తుంది. మనిషిలో కొంత స్థైర్యం వుండాలి. సరస్వతిని చేసుకుంటే ఆశాంతి తప్పించి మరేదీ వుండదు. జీవితం పాడవు ఒక గజమైతే, చేతులారా కల్పించుకునే ఆడ్డంకుల పాడవు ఒక మైలు. అయితే కాంతాని కేం తోట? అందాని కందం వుంది. బోలెడు ఆస్తి కలిసివస్తుంది. పెద్దల ఆశీర్వచనాలు వెంట వుంటాయి..... గంట—రెండు గంటలు—మూడు గంటలు—ఆలా ఆత్మ మథనం జరిగింది. వ్యతిరేక శక్తుల పోరాటం జరిగింది.

ఆ మర్నాడు పాపయ్యగారితో అతనూ బయలుదేరాడు. రత్నం మేష్టారు గురించి ఆతను పూర్తిగా మరచిపోయాడు. సరస్వతిమాత్రం అతనికేసి దీనంగా చూస్తూ నిలబడింది. స్నేహనుకు నడవి వెడుతుంటే ఎన్నో ఆలోచనలు చుట్టుముట్టాయి. అయినా పద్మ తనను నమ్ముకుందని, తనకోసం ఆత్మహత్య చేసుకుందని ఎందు కనుకోవాలి? ఎవరి 'ధర్మ' కెవరు బాధ్యులు. తను తిరిగి వచ్చేసరికి 'సరస్వతి' యింక లేదన్న వార్త వింటాడేమో!

పాపం! రత్నం మేష్టారు!

ఆయన మానసిక బాధలు ఎవరికీ అర్థం కావు. మసీతో, పాగతో నిండివున్న భవనం కంటిది. పైకి బాగానే కనిపిస్తుంది. ఆయన జీవితం యుకమం దేలా గడుస్తుందో అతను పూహించలేక పోయాడు.

మళ్లీ వరిష్ఠతుల మార్పులు. దూరంగా గూడ్సు బండి కూత.

విజయనగరం వెడుతున్న ప్యాసింజరు బండి లోంచి బయటకు చూసిన రవణకు పద్మ వక్కన్నే సరస్వతి కనిపించారు. భయంతో గట్టిగా కళ్లు మూసుకున్నాడు.

రైలుబండి భయంకరంగా గర్జించి కదలిపోయింది.

మొదటి సంచికన్న ప్రణాళిక అమలులోనికి వచ్చేసరికి హైదరాబాద్ రాష్ట్రంలో కుల్కర్ణి నిజాంకలను అమలులో వుండడంచేత కేంద్రపాలిత ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్సుకు ఉద్యోగాలు లభించలేదు క్వీన్‌లో గురువారంనాడు కేంద్ర గవర్నర్ అన్నారు.

(4 వ కాలం తరువాయి)

నవే కదా! అయినప్పుడు సంస్కృతం రాని వారికీ తెలియవలె మరి! సామాన్య పాఠకులందరికీ అవసరంలేదు. ప్రత్యేకాభి వినేశమున్న ఆ కొంది మందికైనా తెలియాలి. అ లా టి వా కోసం "ద్రాక్ష పాకాన్ని కైలి" కి "ఆలవాలు పదగిం రం" కి—అభిన్న.

—సత్యం

గాజా ప్రాంతంలో మిత్రరాజ్యసమితి సైనిక దళంలోగల సైనికాధికారులు 39 మందికి ఇటీవల పతకాలు బహూకరించబడినవి. ఈ విధంగా పతకాలు పొందిన వారిలో 13 మంది భారతీయు లున్నారు. వీరిలో ఒకరైన మేజర్ జనరల్ ఎ. హెచ్. ఖాన్‌కు సమితి దళాధిపతి లెఫ్టినెంట్ జనరల్ బర్న్స్ పతకాన్ని బహూకరించడాన్ని పై ఫొటోలో చూడవచ్చు

వ్యాసపీఠం

నాట్యశాస్త్ర వివృతి

మానవజీవితంలో అతి ప్రాచీన కళ నాట్యం. అనాటి మానవుని ఆవేదనలూ, ఆశలూ, ఆశయాలూ—పాటలుగా, ఆటలుగా, గీతలుగా నిలువడినవి కావచ్చును.

కీకారణ్యాలలో కేకలు కాక మాటలు తావుపు; మాటలు గడిదేరని ఆనాడు చేతులు త్రిప్పడం, మూతి విరవడం భావ నివేదనకు చేటికలు కాక తప్పవు; అట్లే శిలాక్షరాలు చేసుకొనదలచిన మనసులోని గుట్టు మట్టులు గుహాంతరాలలో, కొండల దొరువులలో సాంకేతికంగా చెక్కుకున్న గీసుకున్న గీటులుగా నిలువక తప్పదు.

ఆవే క్రమంగా పరిణతి చెంది నాట్య రైనోత్పాదులలో నాట్యరూప మెత్తినవి.

తొలుత తొలుత స్వేచ్ఛావిహారితాలై నా తర్వాత తర్వాత రూపు దిద్దుకొన్నవి. నేపథ్యం లేని నాటకాలైనవి. మన తొలి నాటకాలు గీత నాట్య వాద్య సంవిళితాలు. నాటకం మన జానపద నాట్యాలాటకాలలో నీవి చమ్మేళనం విశ్వరూపంతో కాన వస్తుంది. నాట్యంలో అభినయానిది ప్రధాన పాత్ర.

కౌటిలీయార్థ శాస్త్రంలో ప్రేక్ష పద ప్రయోగం, పాణిని (క్రీ. పూర్వం 600) ఎత్తి చూపిన శిలాలి, కృశాశ్వులను లాక్షణికులు జ్ఞాపకం, పతంజలి ప్రస్తావనలు ఏనాడో నాటకా లున్న వని సూచిస్తున్నవి.

పాలుని సత్తనులలో నాడయు, పుష్పరంగ—అన్న పదా లున్నవి. పాలుడు తొలి శతాబ్దికి ముందువాడు. సంస్కృతంలోని పెద్ద గ్రంథం అవదాన శతకంలో నాటక వర్ణనం, నటాచార్య పదప్రయోగం మొదలైనవి ఆనాటికే నాటక సాంప్రదాయాన్ని తెలుపుతున్నవి. పౌరవంశంలో నాందీ నేపథ్య విదూషకాదుల ప్రసక్తి ఉన్నది.

భాసుని నాటకాలే నేడు అతి ప్రాచీనాత్మమనకు కానవస్తున్నవి—ప్రస్తావన లెన్ని పూర్వమున్నా. అయితే ఖిలమైపోగా మిగిలిన అశ్వఘోషుని నాటకా లున్నవి. శతయనను తొలి శతాబ్దికంటె మునునటివాడనే పండితులే పెక్కుమంది.

పరే ఆ తర్వాత కాళిదాసాదుల చేతిలో ఈ కళ తామరతంపరగా పల్లవిస్తినది.

ఇలా ఒకవేపు నాటక ప్రాచుర్యం ఉండబట్టి లక్షణ గ్రంథాలూ వెలువడుటకు వీలైనది. కాని మనకున్న కొద్ది మాత్రమే ప్రాచీనములు గనుక అతి ప్రాచీన లక్షణ శాస్త్రమైన భరత నాట్యశాస్త్రం ఎన్నటిదన్న విషయంలో కొందరు ఇటులాగగా, మరికొందరు అన్నమాలైన నాటకాలెన్నిని ఉండవచ్చు గనుక ఇది మరీ ప్రాచీనమని భావిస్తున్నారు.

ఖచ్చితంగా చెప్పుటకు మనకు తగినన్ని ప్రమాణాలు లేవు. కాళిదాసు విక్రమోర్వశిలో భరతముని ప్రయుక్తమైన నాటకంలో ఊర్వశి వేషం వేయడం గూర్చి ప్రస్తావించాడు.

భరతులు ఇద్దరు ముగ్గురని అనేవారున్నారు. ఆది భరతుడు సూత్రాలుగా తొలుత ప్రాసెనీ, తర్వాత కారికాదులతో ఇప్పటి ఉద్గ్రంథం ఏర్పడి ఉంటుందని ఒక తీరూ.

నందికేశ్వరుని అభినయదర్పణంలో లేని అభినయ ముద్రాదులు కొన్ని, తరువాతదని సూచిస్తున్నదనీ, అభినయం మరింత అభివృద్ధి చెందిన వేను కది నాట్యశాస్త్రం కావచ్చునని అనేవారూ ఉన్నారు. అభినయ దర్పణ కర్త నంది కేశ్వరుని కాలమూ తేలలేదు.

మొన్నమొన్న (1957) చక్కని అభినయ దర్పణ శుద్ధ ప్రతిని ప్రచురించిన డాక్టర్ మనమోహన్‌ఘోష్ అభినయదర్పణం అయిదవ శతాబ్దికి ముందున్న దనడం సందేహాస్పదం అన్నారు.

ఏమైనా భరతనాట్య శాస్త్రం మనకున్న అలంకారిక గ్రంథ సంచయంలో తొలి దని పచ్చును.

నాట్యశాస్త్ర మన్న పేరనే, దాదాపు అలంకారికులు తడిమివూచి తీరవలసిన అన్ని విభాగాలు ఇందులో వివృతములైనవి.

ఈ గ్రంథం తెనుగున పద్య తీరవలసినదని వేరే చెప్పవలసిన పనిలేదు.

భరతనాట్య శాస్త్రాని కొక తెనుగుసేత సరి కొత్తగా వెలువడినది.

(నాట్యవేదము : శ్రీ ఉమ్మడిశెట్టి మాధవరావుశాస్త్రి, ప్రకటన: అభినవ భారతి, గుంటూరు; వెల 12 —)

భరతనాట్యశాస్త్రం అక్కడక్కడా అస్పష్టంగా ఎంతో కొంత పలువరుగుతూ వచ్చినది. పరాసువారు, ఇర్మసివారూ కొన్ని భాగాలు ప్రచురించినారు.

కాని సంపూర్ణమైన ప్రతిని అభినవ భారతి అన్న వ్యాఖ్యానంతో ప్రచురించిన గొప్పదనం శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారిది.

శాస్త్ర వంక్తులను సరిచూడడం, వేయూరు ప్రతులలోని అతి శుద్ధ పాఠాలను గ్రహించడం, కొరవలను నింపడం, తేళాక ప్రమాదాలతో అనన్యితంగా సిద్ధమైన భాగాలను సమన్వయం చేయడం అదొక నిష్ణతిద్యోగం వంటిది. అలాటి పనిని వారు సాధించారు. అయినా తేలని పట్టులూ, విడిపడని ముడులూ ఇంకా ఉన్నవన్నది, అందరూ అంగీకరిస్తున్నదే.

నాట్య శాస్త్రాన్ని పోలుకి అప్పారావుగారు అనువదిస్తూ ప్రతికలలో ప్రచురించారన్నదే గ్రంథంగా కూడా రాబోతున్నట్టు విన్నాను.

కాని జమ్మలమడక మాధవరావు గారు రచనపదించిన తీరు వేరు.

వీరు మూలాని కనువాదం వ్రాసివేయడం కాక, మహాత్మ్యమాలంకారికుడు అభినవగుప్తుని వ్యాఖ్యానం అభినవ భారతిని అండగా తీసుకొని, కారికలను వివరిస్తూ, ఒక విలక్షణ పద్ధతిని అనుసరించినారు.

నాట్యశాస్త్రం అలంకారికు లందరూ ఉటంకించిన ఉత్తమ గ్రంథం. శాస్త్రం కనుక సహజంగా పారిభాషిక పద సమన్విక్లిష్టమూ, వ్యాఖ్యాసాపేక్షమూగా. మరి వ్యాఖ్యా కారుడూ సామాన్యుడుకాడు ఉద్దండుడు. అందునా కొరుకుడు పడని పలుకుబడులు కోకొల్లలు.

ఇన్ని చిక్కులతో కూడుకున్న ఈ పనికి శ్రీ శర్మగారు పూనుకొన్నారు. నాట్యశాస్త్ర వివరణంగా తమ గ్రంథాన్ని కొనసాగించి, తొలి విడత, ప్రకటించినారు.

శాస్త్ర గ్రంథాలకు ముక్కన్న ముక్కగానో కేవల దండాన్వయంగానో అమాక్షి ఉంటే చాలదు. కావ్యానుసారి పద్ధతి వేరు. కావ్యేష్టి వీరి వివరణ పద్ధతి మందిది.

అయితే భరతముని వేసిన ముడులు విడదీయ దలచి, మరికొన్ని ముడులను అభినవగుప్తుడు వేసినట్లుండగా, మరి ఈ వివరణకర్తలూ మరికొన్నిముడులను వేసి వదలి, మరొకరిని విడమరచి అనికొనా తెలుసుకొమ్మనడం న్యాయం కాదుగదా.

వీరి పూర్వ శాస్త్రానువాదాల దృష్టితో చూచినవు డిది చాల సరళంగానే నడిచినదని చెప్పవచ్చును కాని అలా తులనాత్మకంగానా కాక, విడిగా చూస్తే, ఇది అంత సులభతరం కాదనక తప్పదు.

అయితే శాస్త్రాల వివరణం కూడా ఎంతో కొంత విశిష్టపదభావ సంబద్ధం కనుకనూ, ఎలు బడితే అటు లాగుటకు వీలుచేసట్లు ఖచ్చితంగా, సున్నితంగా, సూక్ష్మంగా చెప్పవలసిన సంగతి గనుకనూ, పారిభాషిక పదాల నెంత వివరించినా కొన్ని పడికట్టు రాళ్లవలె పడితీరవలసి ఉండటంవలా కొంత జటిలత తప్పదేమో. మరి ఇంత జటిలత అవసరమా అన్నప్పుడు మనుకు భావ భేదాలకు ఆస్కార ముంటుంది.

కూటకు "ఇట్టి రసములు తొమ్మిదియే. ఇవి యే పురుషార్థసాధనములు. రంజనాధిక్య ముండుటబట్టి ఇవియే ఉపదేశంచ దగినవి. వీని కతిరిక్తముగా రసాంతరములు సంభవించవు." ఇలా సాగుతున్నప్పుడు—పురుషార్థసాధనం అనుట కంటె తెలిసే మరొక మాట చేయకూడదా అనిపిస్తుంది.

ఏమైనా నేటారి శాస్త్రశాస్త్రిగారు తమ పీఠికలో అన్నట్లు "వీరి జాన వేలు . . . శ్రీ హర్ష శ్రీకృష్ణదేవరాయా తమ కీ కొబ్బరి కాయల కేల కృషిచేసితిరయ్యా అని గోణిగికొనిన మన వారిలోని అమృతము గ్రోలని నవ్వాదయలు లుందురా? వీరిలో శ్రీహర్షుడు పెట్టవలెనని కొన్ని ముళ్లు పెట్టితిని "(గంథ (గంథీలపాక్షచిత్" అని చెప్పనే చెప్పెను. ఇటులే శ్రీ మాధవులు కూడ—నా ప్రయుక్త భాషను నే నాదరించుట నేర్చుకొంటిని. ఇది నా తమ్మ అని చెప్పుచున్నారు. ఇక మనకేది దిక్కు?"

శ్రీ హర్షుని కాలంనాటి పాఠకులుకూ, నేటి పాఠకులూ నిశ్చిత విస్తృతమే. తెనుగులో ప్రాయుట పాఠ్యమైనంతలో నాట్యశాస్త్ర పాఠకుల సంఖ్యను సంస్కృత పండితులకు పరిమితం కాని రీతిగా, ఆ పరిధిని విస్తరీకరించవలె

(మిగతా 2 వ కాలంలో)

యాత్ర-2

(4 వ పేజీ తరువాయి)

ఎక్కువగా సాహిత్య విషయాలే మాట్లాడుతూ ఉండేవాడను. ముఖ్యంగా బండారు విశ్వనాథ శాస్త్రరావుగారు తరుచు కవితా విషయాలను గురించి ఎంతో చెప్పేవారు. ఆతడూ కవే. ఆందరు ఆధునిక కవులూ ఆతనికి సుపరిచితులు. వారి రచనలు చక్కగా ఆవగాహన చేసుకున్నాడు. పద్యమూ ఎంతో రక్తి కట్టేటట్టు చదువగల నేర్పరి. వృత్తిలో జాయర్ అయినా, సాహిత్య విషయాలలో అభిరుచి ఎక్కువ ఆతనికి. చాలా మంచి మనిషి. మరి అలాటివాడు మనకు ఎందుకు దక్కుతాడు! చిన్నవయసులోనే జతడు పరలోక గతుడయాడు. ఆతనిలేమి ఒక తీరని వెల్తి.

సాహిత్యంతోపాటు, ఇతర రంగాలలోనూ ఆసక్తి ఉండేది నాకు. లలిత కళా విషయంలో చిరకాలమునుండి అభిలాష నాకు. జేమ్స్ కజిన్స్ పెట్టిన భిక్ష, తదుపరి, అడివి బాపిరాజు వంటివారి సాంగత్యం వల్ల, కొద్ది రోజులు శాంతి నికేతనంలో ఉండడమువల్లా, చిత్రకళ అంటే ఎంతో ప్రీతి కలిగింది నాకు. ఇది తెలిసి కాబోలు, ఒకనాటి ఉదయం చిత్రకారుడు వేమన సత్యనారాయణ మా ఇంటికి వచ్చాడు. విదేశాలకు వెళ్లి చిరకాలము చిత్రకళ నభ్యసించి, ఆయన కాకినాడలో ఉంటూ ఉండేవారు. మాట్లాడుతూ ఆయన రాజమహేంద్రవరంలో కొన్నాళ్లు ఉండి, దామెర్ల రామారావు తో కలిసి పనిచేశారు. తత్ఫలితంగా కొన్ని మంచి బొమ్మలు ఉదయించాయి వేమకూర సత్యనారాయణ కుంచెలో. నీవి పొట్రాగుపుల మాపారు నాకు ఆయన. మేము చాలాసేపు చిత్రకళ గురించి తెలుగు దేశంలో ఏలాగైనా చిత్రకళాభి రుచి వృద్ధిచేయవలసిన ఆగత్యం గురించి ప్రస్తావించాము. మా ఇద్దరికీ అభిమతమైన చిత్రకళా సంప్రదాయాలలో ఎంతో కొంత వ్యత్యాసమున్నా, అన్నటి చిత్రకళా దోరణుల గురించి వివరంగా చర్చించడానికి అవకాశం కలిగింది. అప్పుడు, ఆయనా అనుకోలేదు, నేనూ ఊహించలేదు. మరి కొన్నేళ్ళకనే నేను స్వయంగా బొమ్మలు చిత్రించడము నేర్చుకుంటానని, నేను చిత్రించిన ఒక బొమ్మకు అఖిల భారత చిత్రకళా ప్రదర్శనము తరఫున ఆయన తన సంతకంతో నాకు సర్టిఫికేట్ ఇస్తూ, బహుమతి ప్రసాదిస్తారని! కొంతకాలము నే మిద్దరమూ కలసి పని చేశాము. ఒక చిత్రకళా సంస్థకు కార్యదర్శిగా ఆయన, ఉపాధ్యక్షుడినిగా నేను, తరువాత కార్యదర్శిగా నేను, ఉపాధ్యక్షుడినిగా ఆయన. అప్పుడు అవసరమున్న చిత్రకళా రచన ఫలితంగానే అవతరించినది "ముగ్ధ" అనే బొమ్మ, నాకు అత్యంత ప్రియమైనది. దీనో వింత అమాయకత్వమూ, ఏదో వింత వర్ణనూ, జీవితంలో ఏదో వింత ఆసక్తి స్ఫురిస్తాయి నాకు ఆ బొమ్మలో. నా మనస్సులో నేను పూహించుకున్న ఆంధ్ర బాలిక లావణ్యము ఎంతో కనిపిస్తుంది నాకు, ఆ చిత్రరూపులో.

ఇక్కడ, బెజవాడలో, చేసుకొనేది ఉండేది నాకు, ఎంతో పని. ఎన్నో ప్రసంగాలు. స్నేహితులూ, బంధువులూ వస్తూ, పోతూ ఉంటారు. క్లబ్‌లో ఇట్టే ప్రొద్దుపోతుంది. టెన్నిస్‌తోనూ, కబుర్లతోనూ, వెలకు ఎంతలేదన్నా, ఒక పదిహేను రోజులైనా ఊరి ప్రయాణాలలో గడిచిపోతుంది. ఎడతెరిపిలేని ఇట్టి జీవితంలో ఒంటరితనము ఉండకూడదు అనుకు. కాని, ఉన్నట్టుండి ముంచుకొస్తుంది ఏదో శెంగ, ఎన్నడో అనుభవించిన మధుర క్షణాల జ్ఞాపకం, భరింపశక్యమైనవి ఏదో తీరని వెల్తి, కాల ప్రవంతిలో జారిపోయిన ఒకా నొక అపూర్వమైన వస్తువు కోసం వెర్రిగా వెతుక్కుంటూ ఉంటాను. పుస్తకపు జడ పమూహాలలో కళ్ళముందు సాగిపోతూన్న లక్ష ముఖాలలో ఆ ఒక్క ముఖానికోసం నిర్నిమేషంగా కనులు విప్పుకు చూస్తూ ఉంటాను. పగలనక, రాత్రనక, మేలుకొని నిద్రిస్తూ. ఈ ఒంటరితనము ఎలా భరించడము?

.....ఈ కుటీర ముఖ ద్వార
నిండే ప్రేతాడి నగను
వాడి, నిశ్శబ్ద తోరణమ్ముల్ని,
పలవంత పడలి, వేం జే
రాడి, ఎన్ని నాళ్ళు మనుమువో!
ఇపుడు వత్తునా నీ కొర
కెదురు చూడు నీ వియోగి
ఎడద మంచు జడులు కురియును
మాపేమో, రేపటకో
విడలి చనునను, విదుర మనుమునో!
ఆరతేని నా కోరిక
కారు చూపు చొరగు, దీప,
కాలి, కనులు ఈ నీరవలో
(కాగి (కాగి, నీ కొంత్రె
కరువులోనవే నశింతువో!

....ఆకసి మాలోకనమున,
తోక మెఱ్ఱ నీమగ ఉ

ద్రాక్షతోట ★★

(3 వ పేజీ తరువాయి)

పులో పెరిగిన భాగములనే కత్తిరిస్తారు. పెన్సిలు మందమునన్న ప్రక్క కొమ్మలను కత్తిరించి, ఒక మొగ్గ మాత్రమే వదలిపెడుతారు. ఈ కత్తిరింపు తరాత కొద్దిగా గుత్తులు వేస్తాయి. ఈ పండ్లంత రుచిగా వుండవు. అందువేత ఆ పంట తీసుకోరు. ఇక శీతకట్టునందు (అక్టోబరు, నవంబరు) చేసే కత్తిరింపుపై ఆశలు పంట ఆధారపడి వుంటుంది. చేసిన కత్తిరింపు తర్వాత కొత్తగా పెరిగిన భాగాలనే మూడు నుండి ఆయిదాకుల మాత్రముంచి, మిగతా భాగాలను కత్తిరిస్తారు. ఆ తరువాత ఆ ఆకులను కూడ త్రుంచి ఆ యాకుల మొదళ్లలో కొత్తగా పుట్టే మొగ్గలను పెరుగనిస్తారు. ద్రాక్షతీగె ప్రక్క—రెమ్మలు గనుక పెన్సిలు మందాన వుంటే రెండు, లేక మూడు మొగ్గలనే వుంచి కత్తిరిస్తారు. అంతకంటే లావుగ వున్న, ఎక్కువ మొగ్గలను వదిలి తీగెలను కత్తిరిస్తారు. ఈ శీతకట్టు కత్తిరింపు వర్షములు పడుట పూర్తిగ ఆగిపోయిన తరువాతనే చేయవలసి వుంటుంది. పైద్రాబాదు, రాయలసీమ ప్రాంతములందు అక్టోబరు, నవంబరు మాసములందు వర్షాలు పడుట ఆరుదు. కాబట్టి కత్తిరింపు ఈ నెలలో చేయుటకు వీలుపడును. బెంగుళూరు, మద్రాసు ప్రాంతాలలో డిసెంబరు మాస మనుకూలంగా వుంటుంది. ఇక కోస్తా జిల్లాలలో నవంబరు మాసములోను, ఒక్కొక్కప్పుడు డిసెంబరు మాసములో కూడ వర్షాలు గట్టిగా పడుతాయి. దీని ననుసరించి ఈ ప్రాంతములందు వర్షాలు వెనుకవట్టినవని లూడిగా తెలిసికొన్న మీదట, డిసెంబరులోనే సాధారణంగా కత్తిరింపు చేయవలసి వుంటుంది. శీతకట్టున కత్తిరింపు చేసే ముందు నీరు కట్టుట మానివేస్తారు. మొదళ్లలో కుదుళ్లలో నున్న మట్టిని త్రవ్వి వేళ్లు బయటపడేటట్లు చేస్తారు. ఆ తరువాత కత్తిరింపు చేస్తారు.

ఎరువులు

ద్రాక్ష అమితంగా ఆహారం తీసుకొంటుంది. అందు కెరువులను వేసే ఆచార మెక్కువగా వుంది. వివిధ ప్రాంతాలలో రకరకాల ఎరువులు, పెక్కు మోతాదులలో వేస్తారు. సామాన్యంగా కత్తిరింపు చేసిన తరువాత ఒకటి రెండు రోజులలో ఎరువులు వేస్తారు. ఒక్కొక్క పాదులో బాగా విరికి జల్లించగా వచ్చిన మెత్తటి పశువుల ఎరువు 5 నుండి 8 బట్టలు, బాగా పాడిగా నలగగొట్టిన ఆముదపు పిండి లేక వేరుసెనగ పిండి 6 నుండి 8 పౌనులు, ఒక పౌను అమ్మోనియం సల్ఫేటు, రెండు పౌనుల పొటాసియం సల్ఫేటు, రెండు పౌనుల సూపరు ఫాస్ఫేటు—మొత్తం మన్నిటినీ కలిపి ఆ మిశ్రమమును మొదలు చుట్టూ మొత్తం నాలుగు చదురరువుటడుగుల మేర జల్లి నేలలో శుభ్రంగా కలిపివేయాలి.

నీటితడి

ఎరువు కుదుళ్లలో కలిసిన తరువాత నీ